మే 25, 2004

## వ్యక్తిగత విదేశీ మారక ద్రవ్య లావాదేవీల సులభీకరణః తారాపూర్ కమిటీ సిఫార్సుల అమలు.

పౌరులు దేశీయ కరెన్సీతో వ్యవహరించినంత సులభంగా విదేశీ మారక ద్రవ్యంతో కూడా లావాదేవీలు జరుపకోవాలన్న లక్ష్యంతో రిజర్వు బ్యాంకు అనేక రకాలైన చర్యలు తీసుకొంటోంది. ఇటువంటి చర్యలలో భాగంగా 25 వేల యుఎస్ డాలర్ల వరకు వ్యక్తిగత చెల్లింపులను సరళీకృత విధానం కింద చేసుకొనేందుకు వీలు కల్పించారు. అలాగే ఉద్యోగులకు ఇచ్చే స్టాక్ ఆప్షన్ విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించారు. భారతీయ రిజర్వు బ్యాంకు, విదేశీమారకద్రవ్య నిర్వహణ చట్టం 1999 యొక్క అమలును పర్యవేక్షిస్తున్న విదేశీమారకద్రవ్య నియంత్రణ విభాగము పేరును కూడా 'విదేశీ మారకద్రవ్య విభాగం'గా మార్చింది. మరియు దానిని ఒక వ్యూహాత్మక కార్యాచరణ బృందంగా పునరుద్ధరించింది. అంతేకాకుండా ఫారిన్ ఎక్స్చేంజి శాఖలలో ఖాతాదారులతో నేరుగా ప్రత్యక్ష సంబంధాలు గల చోట్ల సరైన సలహాలు, సూచనలు, సమాచారం ఇవ్వడానికి నిపుణులైన సిబ్బందిని నియమించాలని బ్యాంకులను, భారతీయ రిజర్వు బ్యాంకు కోరింది.

తన పటిష్టమైన అనేక చర్యలను కొనసాగిస్తూ నవంబరు 2003లో చేపట్టబడిన ద్రవ్యమరియు పరపతి విధానంపై జరిగిన మధ్యంతర సమీక్ష ప్రకారం, నిర్వహణ పద్ధతులు మరియు ప్రజాసేవలను ఆడిట్ చేసేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక

కమిటీని నెలకొల్పింది (ఛైర్మన్ శ్రీఎస్ఎస్ తారాపోర్, మాజీ డిప్యూటీ గవర్నర్ , భారతీయ రిజర్వ్ బ్యాంకు). వ్యక్తిగత లావాదేవీలను ప్రభావితం చేసే నాలుగు ముఖ్య రంగాలలో రిజర్వ్ బ్యాంకు అనుసరించే పద్ధతులను మరియు అమలు తీరును ఈ కమిటీ పరిశీలించడం జరిగింది. ఇవి : విదేశీమారకద్రవ్యం, ప్రభుత్వ లావాదేవీలు, బ్యాంకింగ్ నిర్వహణ మరియు కరెన్సీ నిర్వహణ. తారాపూర్ కమిటీ తన నివేదికను జనవరి-ఏప్రిల్ 2004 మధ్య కాలంలో సమర్పించడం జరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు తారాపూర్ కమిటీ సిపార్సులను పరిశీలించి, ఆయా రంగాల్లో చేసిన సిపార్సులను అమలు చేయడానికి తగిన చర్యలు చేపట్టింది. ప్రతీ విభాగంలోనూ భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకుంటున్న చర్యలను గురించిన సమాచారాన్ని విడిగా విడుదల చేయడం జరిగింది.

రిజర్వు బ్యాంకు తారాపూర్ కమిటీ నివేదికను, బ్యాంకులకు తదుపరి చర్యల నిమిత్తం పంపింది. బ్యాంకుల్లో గల ప్రజాసేవల తీరుతెనున్నలపై గల అంతర్గత తాత్కాలిక కమిటీల ద్వారా ఈ సిఫార్సులను అమలు చేయాలని రిజర్వు బ్యాంకు, బ్యాంకులకు విజ్ఞప్తి చేసింది.

విదేశీ ద్రవ్య మారకానికి సంబంధించిన పద్ధతులు, ఆచరణల విషయాల్లో, ముఖ్యంగా వ్యక్తులకు సంబంధించిన లావాదేవీల్లో మరింత సరళీకృత విధానాలను అనునసరించాల్సిందిగా తాత్కాలిక కమిటీలను బ్యాంకు కోరింది.

**అల్పనా కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2003 - 2004/1377